# భగ్నజీవులు

**రచయిత: శ్రీమతి సరోజినీదేవిగారు**

'ప్రమిలా యింక కనబడవా? నా జీవితాన్ని, హృదయాన్ని హరించిన ప్రమిల ఇక నాకులేదా?

ఆకాశముమీద మెరుపువలె తళుక్కునమెరసి మాయమయావు. ఆ ప్రమిల నా జీవితంలోకి తిరిగిరావా? మిల, మిల, మెరిసె ఆ నేత్రాలు ఏమైనాయో. దివ్యకాంతులు వెదజల్లిన ఆదివ్యముఖము ఏమైనదో? ప్రమిలా కనబడవా?' హృదయాన్ని కలగజేసె ఆ మధుర స్మృతినుండి అతి కష్టంతో హృదయాన్ని మళ్లించుకొనుటకు ప్రయత్నం చేస్తున్నాడు మధు. రెండుచేతులతోటి తలపట్టుకొని బల్లపైవాలి ఆలోచనలో మునిగాడు. ఉదయాన్నే తండ్రివచ్చి "ఆ మద్రాసు సంబంధమే నిశ్చయం చేస్తాను, నీ అంగీకారము త్వరగాచెప్పు మధు." అని అతను ఆఫీసుకి వెళ్లిపోయాడు. మధు నిట్టూర్పువిడిచి "హృదయతంతుల్ని కదల్చే ఆ మధుర స్మృతిని ఎలా మర్చిపోను? ఈ గాయపడిన హృదయంతో, ఈ నూతనజీవితంలో ఎలా ప్రవేశించను? ఆ ప్రేమమూర్తిని ఎలా మర్చిపోను?" ఈ ఆలోచనల్లో మునిగి తేలుతూవున్నాడు మధు. గతించిన తన ఆ మధురజీవితం తిరిగి పునశ్చరణ చేసుకొంటూ యున్నాడు.

అప్పుడు మధు M. Sc. చదువుచున్నాడు. జగదీష్ అతని స్నేహితుడు. వాళ్లిద్దరు చాల సరదాగ తిరిగేవారు. రోజూ వాళ్ల యింటికి వెళ్లేవాడు. ఆరోజు మామూలుగా జగదీష్ యింటికి వెళ్లేడు. ఇంకొక నూతనవ్యక్తి జగదీష్ప్రక్కన కూర్చుంది. మధు కళ్లకు ఆ నూతనవ్యక్తి తళుక్కున మెరిసింది. జగదీష్ నవ్వుతూ "మధూ మా చెల్లెలు ప్రమిలాదేవి. ఈ రోజుననే వచ్చింది." అని తెలియపర్చాడు. మధు "ఓ అలాగా" అన్నాడు. ప్రమిల 16 సం॥ ప్రాయం. అపూర్వ సౌందర్యమూర్తి. ప్రమిల ఇప్పుడు S S. L. C. చదువుతోంది. శెలవలకు అన్నదగ్గరకు వచ్చింది. మొదట్లో ప్రమిల, మధుతో చనువుగా మాట్లాడుటకు సిగ్గుపడేది. కాని, రాను, రాను చనువుగా పవిత్రంగా మాట్లాడేది. అతని విశాల హృదయం ప్రమిలయొక్క సిగ్గు తెరలను లాగివేసింది. ఆమెప్రేమ హృదయానికి ముగ్ధుడయ్యాడు మధు. ఇరువురు గాఢంగా ప్రేమించుకొన్నారు. ఒకరికొకరు ఎన్నో బాసలు చేసుకొన్నారు. వారిలో కామేచ్ఛకు తావులేదు. పవిత్ర ప్రేమతో ఒకరినొకరు చూచుకొంటూరు. పొరపాటునైన ఒకరునొకరు తాకరు. వారు ఆదర్శప్రేమికులు. ప్రమిల వచ్చి నెలరోజులు అయిపోయింది. ఈ నెలరోజులలో ప్రమిలా, మధుల జీవితంలో మధురఘట్టం ఆరంభమైనది. అంతరించినది.

ఒకరోజు మామూలుగా మధు జగదీష్ సౌధానికి వెళ్లేడు. యింటిలో ప్రవేశించేసరికి కలకలలాడే యిల్లు బావురుమంటూవుంది. మేడపైకి వెళ్లేడు. గదిలో జగదీష్ విచారముతో వున్నాడు.

"జగదీష్‌బాబు నమస్తే? ప్రమిల ఏది?"

"ఆ వచ్చావ మధు, ఇంకెక్కడ ప్రమిల. నాలాంటి తుచ్ఛుడయిన సోదరుడు వున్ననేమి, చచ్చిననేమి, ఆకోమల హృదయానికి ఎంతబాధ కలిగించాను."

"ఆ జగదీష్ నాప్రమిల లేదా? ఏమయినది?" అంటూ క్రింద కూలపడ్డాడు? "మధు నీవు ప్రమిలను ప్రేమించావు పెళ్లిచేసుకొంటూ నన్నావు. కాని నీతండ్రికి ప్రమిలను నీవు చేసుకొనుట ఇష్టములేదని తెలిసింది. ప్రమిలతో ఇంకొక సంబంధము నిశ్చయించామని చెప్పాను. "కాని అన్నయ్యా నా హృదయాన్ని మధుకర్పించాను. తుచ్ఛమైన, క్షణికమైన శరీర వ్యామోహం కోసము, పవిత్రమైన, మహత్తరమైన, పూజనీయమైన శీలాన్ని నాశనం చేసుకోలేను. ఏనాడయితే మధుకి ఈ హృదయాన్ని అర్పించానో, ఆనాడే నాజీవితం మధు ఆధీనం అయిపోయింది. నేను భగవంతునిలో ఐకమయినాను. నా కోసము మధుని విచారించవద్దు అని చెప్పు. ఇదే నాకోరిక." ఆ నా ప్రేమమూర్తి నా కోసము బలి అయినదా? మధు పిచ్చివాడయి యింటికి చేరుకొన్నాడు.

ఇంటికిరాగానే మధు చెల్లెలు లత "అన్నయ్యా నీకు పెండ్లి నిశ్చయమయింది. అదేమిటి అన్నయ్యా పిచ్చి వాడులాగున్నావు." "అవును పిచ్చివాడనే" అంటూ ప్రమిల సమాధిదగ్గరకు వెళ్లాడు. వెనకాలే లతకూడ వెళ్లింది...... "లతా! ప్రమిల నన్ను ఎంతగాఢంగా ప్రేమించింది. ఆప్రేమ మూర్తితో సాటి అయినవారీ లోకంలో వున్నారా?" ప్రమిల పవిత్ర సమాధిప్రక్కన కూర్చుని ఎలుగెత్తి ఏడుస్తున్నాడు. "ప్రేమమూర్తి ప్రమిల నాకొరకు మరణించుచున్నప్పుడు, నేను పిచ్చితనంలో, మూర్ఖపు మనస్సుతోనున్నాను. ప్రమిలా, నారోదనవినవా? నన్ను క్షమించవా? నా తండ్రి అన్నమాటకు నాకోసము త్యాగముచేసినందుకు నేను చాల పశ్చాత్తప్తుడనయితిని. కాని ఏది నాప్రేమ దేవత?"

మధు ఒక సుద్దతీసుకొని ఏడుస్తూ ప్రమిళ సమాధిపైన ఇలాగున వ్రాసాడు.

"ప్రేమ రావచ్చు, ప్రేమ పోవచ్చు, పక్షివలె చెట్టునుండి చెట్టు కెగరవచ్చుకాని ... జన్మజన్మాంతరములకు ప్రమిల హృదయాంకితమైన మధు ప్రేమ ఎవరికి అర్పితము కాజాలదు."

పాపప్రపంచంనుండి మాయమయిన తన ప్రియతమ 'ప్రమిల' దర్శనాన్ని కాంక్షిస్తూ రోదనంతో పోయాడు.

ఇక్కడ ప్రేమమూర్తి, ప్రమిల, భౌతికదేహం పరుండియున్నది. ఇచ్చటనే భగ్నహృదయుడు మధుహృదయం పవళించియున్నది. ఇద్దరు భగ్నజీవులే.

★


# రీటా హెయిర్ టానిక్

## తలవెంట్రుకలను పెంచును

రీటా కుదుళ్లకు బలమునిచ్చి, నిగనిగలాడు నిడుపాటి వెంట్రుకలను పెంచుటకు అద్భుతమైన హెయిర్ టానిక్.

తలవెంట్రుకలు రాలుట, నెరయుట, చుండ్రు, బట్టతల, పేను కొరుకు, ఇంకను తలవెంట్రుకలకు సంబంధించిన సమస్త వ్యాధులకు రీటా అమోఘముగ పనిచేయును. వేనకువేలు వాడి గుణమును పొందియున్నారు. మీరుకూడ నేటినుండియే రీటా వాడుడు. రీటా హిందూదేశమంతటా దొరకును.



వెల సీసా 15 అణాలు.




RITA
HAIR TONIC